# సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

- ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగంకావొద్దు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నీ కష్టాలే
- భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయండి
- పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



జడ్చర్లటౌన్ : గంగాపూర్‌లోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 9 : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుకు సాధ్యమవుతుందని జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని చెప్పారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి దిశలో ఉన్నాయన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన విధానం మారిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో పేద ప్రజల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.60కోట్లు ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో ప్రభుత్వ సాయం అందించామన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యంతోపాటు రూ.5లక్షలు బీమా సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతి నెలా రూ.3వేలు అందిస్తామన్నారు. రైతు బంధు పథకం కింద ఏకరానికి రూ.16వేలు పెట్టుబడి, ఆరోగ్యశ్రీ పథకానికి రూ.15లక్షలకు పెంచుతామన్నారు. నీరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేయిస్తామని చెప్పారు. వృద్ధులకు, దివ్యాలాంగులు, వితంతవులు, ఒంటరి మహిళలకు ఇస్తున్న పింఛన్ డబ్బులను పెంచనున్నట్లు తెలిపారు. 55ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చెప్పుకోదగ్గ ఒక్క పనిలేదని, కేవలం 10 ఏండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వందకు పైగా పనులు జరిగాయన్నారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో ఆ పార్టీ నాయకుల వద్ద సమాధానంలేదన్నారు. బీఆర్ఎస్ శ్రేణులందరూ కలిసికట్టుగా ప్రతి ఇంటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ప్రజలందరూ కారు గుర్తుకు ఓట్లు వేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని, ఎన్నికల్లో ఓట్ల కోసమే కాంగ్రెస్ నాయకుల అసత్యప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రజలందరూ గమనించి భవిష్యత్తు బాగు కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీవైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు



నవాబ్ పేట : బీఆర్ఎస్‌లో చేరుతున్న రాములునాయక్

నవాబ్‌పేట, నవంబర్ 9 : ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నవాబ్‌పేట కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు రాములునాయక్ తన అనుచర గణంతో గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరుకున్నారు. అలాగే కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షుడు ఎండీ ఫాజిల్‌తోపాటు 50మంది గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీ సాధించేలా పని చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీపీ శీనయ్య, డీసీఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, సర్పంచ్ సురేందర్, శంకర్‌నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికి పట్టంకట్టండి

- భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నవంబర్ 9 : 55ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కరెంటు ఇవ్వలేదని, తాగడానికి నీళ్లివ్వలేదని జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జడ్చర్లలోని లక్ష్మారెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలు తీసుకొస్తామని ప్రకటించిందని, కానీ బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ఆరుగ్యారంటీలు గాలిలో కొట్టుకుపోయావన్నారు. మరలా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే అందకారమేనన్నారు. భవిష్యత్ భాగుండాలంటే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ప్రజల నుంచి స్పందన చాలాబాగుందని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతారన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు అనుకుంటున్నారని, ఆయన వస్తేనే అభివృద్ధి, సంక్షేమం ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి సారి తాగునీరు, కరెంటు రైతుబంధు, రైతుబీమా, ఆసరాపింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముభారక్, తదితర పథకాలన్ని తీసుకువచ్చి ప్రజలకు అందసిందన్నారు. రెండో సారీ అధికారంలోకి వచ్చాక అన్ని గ్రామాలకు బీటీరోడ్లు, సీసీరోడ్లు, నర్సరీలు, పల్లెప్రకృతివనాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికలలో గతంలో కంటే బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ వస్తుందన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఇంతియాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

బాలానగర్, నవంబర్ 9 : మండలంలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పలు విషయాలు చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సాయిదర్‌గౌడ్, నరేందర్, లింగంయాదవ్, శేఖర్, నరేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బాలానగర్, నవంబర్ 9 : మండలంలోని పెద్దరేవల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ గ్రామాధ్యక్షుడు రాజుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్, లింగారెడ్డి, శశికాంత్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రవి, యాదయ్య, పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పరిశీలన



జడ్చర్లలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఆర్ఎం

జడ్చర్లటౌన్, నవంబర్ 9 : జడ్చర్ల రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వేగేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను హైదరాబాద్ డివిజినల్ రైల్వే మేనేజర్ లోకేశ్‌వైష్ణయ్ పరిశీలించారు. సికింద్రాబాద్ నుంచి జడ్చర్లకు ప్రత్యేక రైలులో చేరుకున్న డీఆర్ఎంకు స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ ముఖేశ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఆర్ఎం లోకేశ్‌వైష్ణయ్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్దకు చేరుకొని పనులను పరిశీలించారు. పూర్తయిన బ్రిడ్జికి సంబంధించిన పనులను గురించి రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఒకే రోజే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఆర్ఎం వెంట సీనియర్ రైల్వే అధికారులు వెంక న్న, వై.కె. సింగ్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బాలానగర్, నవంబర్ 9 : ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు మండలంలోని నామ్యాతండాకు చెందిన సభావత్ గణేశ్(16) మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజుల కిందట ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. బుధవారం హాస్టల్‌కు రాలేదని, సాయంత్రం నందారం గ్రామ శివారులోని మామిడితోటలో చెట్టుకు ఉరేసుకోగా గురువారం ఉదయం బాటసారులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలి

జడ్చర్లటౌన్, నవంబర్ 9 : ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని జడ్చర్ల కోర్టు జడ్జి లక్ష్మి అన్నారు. జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా న్యాయసేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం జడ్చర్ల కోర్టులో న్యాయసేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల కోర్టు జడ్జి లక్ష్మి హాజరై మాట్లాడారు. న్యాయం ప్రతిఒక్కరికీ సమానమని, బాధితులందరికీ న్యాయం అందించేందుకు న్యాయస్థానాలు పనిచేస్తున్నాయన్నారు. కక్షిదారులకు న్యా యసేవా విభాగం ఆధ్వర్యంలో న్యాయసేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఈ సందర్భంగా న్యాయ చట్టాల ను గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియోషన్ అధ్యక్షుడు విశ్వేశ్వర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బం ది, కక్షిదారులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో 6 నామినేషన్లు దాఖలు

జడ్చర్ల, నవంబర్ 9 : జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం 6 నామినేషన్లు దాఖలైనట్లు జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం వరకు మొత్తం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆ పార్టీ అభ్యర్థి చర్లకోల లక్ష్మారెడ్డి రెండు సెట్ల నామినేషన్ వేశారు. అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థి కోస్గి వెంకటయ్య నామినేషన్ వేశారు. బీసీవై పార్టీ నుంచి శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ వేశారు. సేవాల్ పార్టీ నుంచి మోహన్ నామినేషన్ వేశారు. వీరి నామినేషన్లను అదనపు కలెక్టర్ మోహన్‌రావు స్వీకరించారు. జడ్చర్ల అసెంబ్లీకి ఇప్పటివరకు 17 నామినేషన్లును వేశారు. కార్యక్రమంలో జడ్చర్ల ఏఈఆర్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

# జడ్చర్లకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



రాజాపూర్ : జడ్చర్లకు తరలివెళ్తున్న నాయకులు



నవాబ్ పేట : కాకర్జాల గ్రామం నుంచి తరలిన నాయకులు



బాలానగర్ : బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న వెంకటాచారి

బాలానగర్/రాజాపూర్, నవంబర్ 9 : జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి గురువారం నామినేషన్ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో జడ్చర్లకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో వైస్ ఎంపీపీ వెంకటాచారి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్లలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో ఆయనకు మద్దతుగా రాజాపూర్ మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

### నవాబ్ పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 9 : జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలకు నవాబ్‌పేట మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, రాంప్రసాద్, ప్రతాప్, శ్రీను, అబ్దుల్లా, నవనీతరావు పాల్గొన్నారు.